# ఆనందం Lyrics in Telugu

నాలోన ఏమైందో ఏంటో ఇలా
నమ్మేట్టు లేకుంది నిజమా కలా ?

Bharatlyrics.com
నీ చూపులో వుంది ఏదో వలా
నీవైపు లాగింది ఆగేదెలా ?

పూల వాన… ఈ క్షణాన
నింగి ఈ నేల కలిసిపోయేలా

ఆనందమానందమిన్నాళ్ళకా నన్ను
అందంగ చేరింది నీ ప్రేమలా
ఆనందమానందమిన్నాళ్ళకా నన్ను
అందంగ చేరింది నీ ప్రేమలా

ఎపుడో అనుకుంటే ఇపుడొచ్చి నువ్విలా
మనసే ఇస్తుంటే నా మనసు గలగలా
ఎదురుచూస్తుంటావనుకోలేదింతలా ఇలా
వదులుకున్నా నా ఇన్నాళ్ళూ ఈ వెన్నెలా

విడిగా… విడివిడిగా…
ఎవరుండగలరు మనలా
కనుకే కలిపిందీ కాలంఇలా

ఆనందమానందమిన్నాళ్ళకా నన్ను
అందంగ చేరింది నీ ప్రేమలా
ఆనందమానందమిన్నాళ్ళకా నన్ను
అందంగ చేరింది నీ ప్రేమలా

ప్రాణం అడిగిందీ ఒకచిన్న వరమిలా
చోటే ఇస్తావా నీ గుండె లోపలా
మనసు లోలోపలి నా మాటలు అన్నీ నువ్విలా
బైటపెడుతుంటే అయిపోనా ఓ బొమ్మలా

తలపు తొలివలపు
కడదాక విడని ముడిలా
మనమే కలిసుందాం నూరేళ్ళిలా

ఆనందమానందమిన్నాళ్ళకా నన్ను
అందంగ చేరింది నీ ప్రేమలా
ఆనందమానందమిన్నాళ్ళకా నన్ను
అందంగ చేరింది నీ ప్రేమలా

నాలోన ఏమైందో ఏంటో ఇలా
నమ్మేట్టు లేకుంది నిజమా కలా ?

నీ చూపులో వుంది ఏదో వలా
నీవైపు లాగింది ఆగేదెలా.

*More Lyrics from Bro*

BHARAT lyrics